నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,15 మార్చి 2025 8 పేజీలు

## నేడు సిఎం చంద్రబాబు తణుకు రాక



**ఏలూరు,సూర్య బ్యూరో** : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 15వ తేదీ శనివారం పశ్చిమ గోదావరి జిల్లా లోని తణుకులో జరిగే స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 7:30 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామం నుండి హెలికాప్టర్‌లో బయలుదేరతారు. 8:15కి ఎస్ఎంవిఎం తణుకు టౌన్‌లోని పాలిటెక్నిక్ కళాశాలకు చేరుకుంటారు. ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు స్వాగతం పలుకుతారు. ప్రజల నుండి వినతులు స్వీకారిస్తారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో ముఖాముఖి సంభాషిస్తారు. 8:35కి ఎన్టీఆర్ పార్క్, 8:40 వరకు పారిశుధ్య కార్మికులతో మాట్లాడాతారు. అనంతరం 9:15కు జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల ప్రజ వేదిక వద్దకు చేరుకుంటారు. నులి వారి లేఅవుట్‌లో పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో సమావేశానికి హాజరుకానున్నారు. 11.20 నుండి 11.50 వరకు జిల్లా అధికారులతో సమావేశం అవుతారు. 12:10 పాలిటెక్నిక్ కళాశాలలోని హెలిపాడ్ వద్దకు చేరుకొని హెలికాప్టర్‌లో ఉండవల్లి లోని నివాసనికి చేరుకుంటారు.

### వచ్చే ఐదేళ్లలో వైద్య రంగంలో

# సమూలన మార్పులు





- రానున్న రెండు ఏళ్ళలోగా పాలకొల్లుకు మెడికల్ కాలేజికి కృషి
- అభివృద్ధి,సంక్షేమానికి చిరునామా, అపర భగీరధుడు మంత్రి నిమ్మల
- రాష్ట్ర వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వం వైద్యారంగాన్ని నిర్వీర్యం చేసి,నిరుపేదలు ఆరోగ్యానికితూట్లు పొడిచారని,నిరుపేదలు, మధ్య తరగతి కుటుంబాలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషిచేస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.స్థానిక ప్రభుత్వం ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన డయాలసిస్ కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమంశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్,రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,ఏపి స్వర్ణాంధ్రకార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్ సంయుక్తంగా ప్రారంభించారు. వందపడకల హాస్పిటల్,పాతహాస్పిటల్‌ను పరిశీలించారు.ఏర్పాటుచేసిన ఫోటోఎగ్జిబిషన్ తిలకించారు.డయాలసిస్ ఆసుపత్రి నందు అన్ని విభాగాలను పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న వైద్య సహాయాలపై వైద్యులను ఆరా తీశారు.డయాలసిస్ పేషంట్లుతో మాట్లాడి వారు సంతృప్తిని వ్యక్తం చేశారు.రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమం,వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

- తరువాయి 2లో..



## కేంద్ర మంత్రి వర్మకు మంత్రి సత్య కుమార్, డిప్యూటీ స్పీకర్ రఘురామ పరామర్శ

**భీమవరం,మేజర్‌న్యూస్:** ప్రజల ఆశీర్వాదాలతో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ఢిల్లీలో జరిగినది పెద్ద రోడ్డు ప్రమాదం అయినప్పటికీ స్వల్ప గాయాలతో బయటపడ్డారని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.ఢిల్లీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమశాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మను శుక్రవారం మంత్రి సత్య కుమార్, రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌కనుమూరి రఘురామకృష్ణంరాజు పరామర్శించారు. రోడ్డు ప్రమాదం జరిగిన తీరును, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు చెప్పిన విధంగా తగిన విశ్రాంతి తీసుకోవాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు అన్నారు. అనంతరం రాష్ట్రఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ మీడియాతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి వర్మ తనకు మంచి మిత్రులని, ఈ ప్రాంత ప్రజలకు చేస్తున్న సేవల వల్ల ప్రజల

- తరువాయి 2లో..

### కుంచనపల్లి వద్ద

## ఘోర రోడ్డు ప్రమాదం



### - ముగ్గురు మృతి

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్** : తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. జాతీయ రహదారి పనులు చేస్తున్న వాహనాన్ని ఏలూరు వైపు నుంచి తణుకు వైపు వెళుతున్న శాంట్రో కారు అతివేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. భోగేళ్ళ వెంకట సత్య సురేన్, భార్య నవ్య అక్కడికక్కడే

- తరువాయి 2లో..

### ప్రజల ఆరోగ్యానికి

# కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

నేడు జరిగే సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్, స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్, ఎస్పి





**తణుకు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఆరోగ్యానికి పెద్దపీటవేయడం జరిగింది అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు అన్నారు.శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం తణుకు పట్టణంలో పాల్గొంటారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు అన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కొరకు చేసే ఏర్పాట్లను రాష్ట్ర స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభి రామ్,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ముఖ్యమంత్రి ప్రోగ్రాం

- తరువాయి 2లో..

# వచ్చే ఐదేళ్లలో వైద్య రంగంలో సమూలన మార్పులు

**మొదటిపేజి తరువాయి**

మాట్లాడుతూ పాలకొల్లు అభివృద్ధి పనులు రాష్ట్రవ్యాప్తంగా అనుసరణీయం అన్నారు. వందపడకల హాస్పిటల్ ను పూర్తి చేసి ప్రారంభించుటకు, రానున్న రెండు ఏళ్ళలో పాలకొల్లుకు మెడికల్ కాలేజి ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మీ ఆసుపత్రిని చూస్తుంటే నిరుపేదల ఆశ్రమంగా అద్భుతంగా ఉందని,ఈ గొప్పతనం మీ మంత్రి రామానాయుడుదే అన్నారు. మా జిల్లాకు నీరు ఇవ్వాలని కోరితే పుష్కలంగా త్రాగు, సాగునీరు ఇచ్చిన అపర భగీరథుడు రామానాయుడు అని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైద్య రంగానికి అందించే సహాయములో ప్రధాన భూమిక పోషిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆరోగ్యశాఖను భ్రష్టు పట్టించగా,నేడు ఎన్డీఏ సర్కారు పునర్జీవం పోసిందని అన్నారు. గత ప్రభుత్వం నిలిపివేసిన ఎన్టీఆర్ వైద్య సేవ,ఎన్టీఆర్ బేబీ కిట్స్‌ను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించిందని అన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలకు ప్రైవేటు ఆస్పత్రులకు చెల్లించాల్సిన రూ.రెండు వేల కోట్ల బకాయిల్లో ఇప్పటికే 1300 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. ఏపి స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభి రామ్ మాట్లాడుతూ అధ్యాపక వృత్తిలో ఒకరు, సామాన్య కార్యకర్త నుండి ఒకరు ఇద్దరు నాయకులు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. స్వయం కృషితో రాజకీయంగా ఎదిగిన వ్యక్తులుగా, మచ్చలేని నాయకులుగా పేరు పొందిన మంత్రులు నిమ్మల రామానాయుడు,సత్య కుమార్ లతో వేదిక పంచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టిస్తామని త్వరలోనే ఒక మంచి వేస్ట్ ప్రాసెసింగు సెంటరును మేము పాలకొల్లులో రామానాయుడు సారథ్యంలో నెలకొల్పుతామని పట్టాభిరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, మాజీ శాసనమండలి సభ్యులు అంగర రామ్మోహన్, ఇంచార్చి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి.భానూనాయక్, డిసిహెచ్ డా.పి. సూర్యనారాయణ, తహశీల్దారు వై.దుర్గాకిషోరు, మున్సిపల్ కమీషనరు బి.విజయసారథి, హాస్పిటల్ సూపర్డెంటు డా.ఓ. రవికుమార్,జిల్లా బిజెపి అధ్యక్షులు అయినంపూడి శ్రీదేవి, నాయకులు గండేటి వెంకటేశ్వం రావు,పెచ్చెట్టి బాబు,బోనం చినబాబు,కోడి విజయభాస్కర్,ఉన్నమట్ల కబర్ధి,పెనుమత్స రామభద్రిరాజు,యర్రంశెట్టి పద్మారావు,పాకా సత్యనారాయణ,రావూరి సుధ,గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, జక్కంపూడి కుమార్, కర్నేని రోజారమణి,ధానాని సూర్యప్రకాష్,బొప్పన హరికిషోర్,పీతల శ్రీనివాసు, వైద్యాధికారులు, టెక్నీషియన్లు,ఏఎన్ఎంలు, సిబ్బంది,స్థానిక ప్రజలు, పేషెంట్లు బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం జనసేన సభకు భారీగా తరలిన జనసైనికులు





**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:** పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ పన్నెండవ ఆవిర్భావ సభకు టీ నర్సాపురం మండలం జనసైనికులు శుక్రవారం భారీగా తరలి వెల్లారు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు అడపా నాగరాజు ఆధ్వర్యంలో మండలంలోని జనసేన పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉవ్వెత్తిన ఎగిసిపడే ఉత్సాహంతో తమ అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహించే జనసేన పార్టీ 12 ఆవిర్భావ సభకు తరలి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. రోజురోజుకు జనసేన పార్టీ రాష్ట్రమంతా విస్తృతంగా విస్తరిస్తూ ఎన్నడూ లేని విధంగా అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొంటున్నారని,రాష్ట్ర అభివృద్ధికి పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారని నాగరాజు అన్నారు. పోలవరం నియోజకవర్గ శాసనసభ్యుడు చిర్రి బాలరాజు జనసేన పార్టీ కార్యకర్తలతో చేదోడు వాదోడుగా ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాగా పోలవరం నియోజవర్గం నుంచి బయలుదేరే ప్రతి కార్యకర్తకు గోపాలపురం క్రాస్ రోడ్ వద్ద అల్పాహారం ఏర్పాటు చేశారు. నరసాపురం నుంచి బయలుదేరిన బస్సులకు జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పాలేటి సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. మండలం నుంచి 6 బస్సులు 50 కార్లుతో జనసేన అభిమానులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల 15 పంచాయతీల గ్రామ కమిటీ అధ్యక్షులు తో పాటు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు.




## జయకేతనం సభకు భారీగా తరలి వెళ్లిన అభిమానులు

**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం(చిత్రాడ)లో జరిగే జయకేతనం బాహిరంగ సభకు శుక్రవారం నరసాపురం నుండి జనసేన కార్యకర్తలు,నాయకులు, అభిమానులు తరలి వెళ్లారు. ప్రభుత్వ విప్ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ జనసేన పార్టీ కార్యాలయం దగ్గర జండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బస్సులు,కార్లు,మోటార్ సైకిల్‌పై ర్యాలీగా బయలుదేరు వెళ్లారు.

# కంప్యూటర్ విజ్ఞానం అందరికీ అవసరం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కంప్యూటర్ విజ్ఞానం అందరికీ అవసరమని నేర్చుకునే ఎవరైనా అభివృద్ధి చెందడం కోసం ఉపయోగపడేలా చూసుకోవాలి అని శ్రీకృష్ణ ఆస్పటల్స్ వైద్యులు డాక్టర్ రామ్ ప్రసాద్ అన్నారు. ఏ వి ఆర్ విజ్ఞాన కేంద్రం కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో 33వ బ్యాచ్ గా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ల ప్రధానం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులను స్వాగతం పలికి సర్టిఫికెట్లు ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు రిటైర్డ్ మేనేజర్ వై నిర్మల రిటైర్డ్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్ శిక్షణ పూర్తి చేసుకున్న 25 మందికి కోర్సు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ ఏవి ఆర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నామినల్ ఫీజుతో కంప్యూటర్ శిక్షణ కేంద్రం నడుపుతుం డడాన్ని అభినందించారు. డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కంప్యూటర్ కోర్సులో ప్రాథమిక జ్ఞానంతో సరిపెట్టుకోవడం కాకుండా కంప్యూటర్ విజ్ఞానాన్ని నిరంతరం అప్డేట్ అవుతున్నటువంటి విషయాలను నేర్చుకుంటూ అభివృద్ధి కావాల్సిన అవసరం ఉందని అన్నారు. గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ పరీక్షల పూర్తి చేసుకున్న ఇంటర్ టెన్త్ క్లాస్ 8వ తరగతి నుంచి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ శిక్షణ కేంద్రాన్ని ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు ఉండే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కేంద్ర మంత్రి వర్మకు మంత్రి సత్య కుమార్, డిప్యూటీ స్పీకర్ రఘురామ పరామర్శ

**మొదటిపేజి తరువాయి**

ఆశీర్వాదాలతో ఆయన పెను ప్రమాదం నుండి స్వల్ప గాయాలతో బయటపడ్డారని, వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో దశాబ్దాల పాటు నర్సాపురం పార్లమెంట్ ప్రజలకు సేవ చేసే భాగ్యం ఆయనకు కలగాలని కోరుకుంటున్నానని అన్నారు. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మను పరామర్శించిన వారిలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాక వెంకట సత్యనారాయణ,కనుమూరి భరత్, ఆకివీడు టిడిపి మండల ప్రెసిడెంట్ మోటుపల్లి ప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ, నరసాపురం పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు, నాగరాజు, కాగిత సురేంద్ర తదితరులు ఉన్నారు.

## కుంచనపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**మొదటిపేజి తరువాయి**

మృతి చెందగా,వారి కుమార్తై నాలుగేళ్ళ చిన్నారి వాసవి కృష్ణ తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈ ప్రమాదంలో మృతి చెందారు. మరొకరు ఉప్పులూరి శ్రీరమ్య పరిస్థితి విషమంగా ఉండటంతోరాజమండ్రి ప్రైవేటు ఆసుపత్రికి తరలింపు. వీరంతా హైదరాబాద్ నుండి మండపేటలోని ఏడిదకు వెళ్తుండగాచోటు చేసుకున్న ఘటన. ఘటన ప్రదేశానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

**మొదటిపేజి తరువాయి**

కో-ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి .రాహుల్ కుమార్ రెడ్డి,తో కలిసి సంయుక్తంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ ఆవరణలో ప్రజా వేదిక వద్ద రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా .నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక ఆరోగ్యానికి పెద్దపీట వేయటం జరిగింది అన్నారు. ఈ సమాజంలో ప్రతి ప్రాంతం,దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలి అన్నారు. అప్పుడే తాను చేయవలసిన పనులు సాధ్యమై సక్రమంగా నిర్వర్తించగలరు అన్నారు. వ్యక్తిగతంగా మనం ఎంత శుభ్రంగా ఉంటామో మన చుట్టుపక్కల కూడా అంత శుభ్రంగా ఉండాలి అన్నారు. మానవ వనరులను పరిపూర్ణముగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య ఆనంద ఆంధ్రప్రదేశ్ గా మార్చాలని ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ రోజుగా పరిగణలోనికి తీసుకోవటం జరిగిందని అన్నారు. దీనిలో భాగంగా శనివారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా తణుకు పట్టణం లో పాల్గొని రాష్ట్ర ప్రజలకు ఒక మెసేజ్ అందజేయడం జరుగుతుందని చెప్పారు. ముందుగా స్థానిక ఎన్టీఆర్ పార్క్ లో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. అనంతరం తణుకు హోల్ సేల్ కూరగాయల మార్కెట్ పాల్గొని వేస్ట్ మెటీరియల్ నీ ఎట్లా ప్రాసెస్ చేయాలని ఉద్దేశంపై మాట్లాడతారని చెప్పారు. గత ప్రభుత్వంలో పార్కులు అభివృద్ధికి నోచుకోక వేలవేల బోయి ఉన్నాయని పి4 మోడల్ గా అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. పబ్లిక్ శానిటేషన్ సిబ్బందితో ముఖ్యమంత్రి ముఖాముఖిగా మాట్లాడతారని అన్నారు. అనంతరం పార్టీ శ్రేణులతో పాల్గొనటం జరుగుతుందని అన్నారు. తదుపరి విజన్ 2047 పై తీసుకోవలసిన చర్యలపై అధికారులతో సమీక్ష ఇస్తారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు అన్నారు. ముందుగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పాల్గొనే హెలీ ప్యాడ్, ప్రజా వేదిక, ఎన్టీఆర్ పార్క్, హోల్సేల్ కూరగాయల మార్కెట్, ప్రాంతాలోజరుగుచున్న ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంలో రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె. పట్టాభిరామ్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,జిల్లా అదనపు ఎస్పి వి. భీమారావు, ఆర్డీవోలు ఖతిబ్ కౌసర్ భానో, దాసిరాజు, యూ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 12 వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు నియోజకవర్గంలో 12వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్త,జనసేన ఇంచార్జ్జి రెడ్డి అప్పల నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు,కార్యకర్తలు, వీర మహిళల సమక్షంలో జనసేన పతాక ఆవిష్కరణ చేసి వేడుకగా ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఎన్నో అవరోధాలు,అవమానాలు, వైరి వర్గాల అవహేళనలు,దశాబ్ద కాలానికి పైగా ఎదురొచ్చిన కష్టాలను అధిగమించి కూటమి ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన జనసేన పార్టీ నిర్వహిస్తున్న 12వ ఆవిర్భావ దినోత్సవం విజయోత్సవ సంబరాన్ని సంతరించు కుంటుందన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు పార్టీ అధిష్టానం సంకల్పించు కుందని, అందులో భాగంగానే పార్లమెంట్ నియోజకవర్గాల సమన్వయకర్తగా తనకు బాధ్యతలు అప్ప గించారన్నారు. పవన్ కళ్యాణ్ ఆదేశాలే మాకు శిరోధార్యం అని ఏలూరు పార్లమెంటు పరిధిలో ఉన్న 7 నియోజకవర్గాల జనసైనికులను, జనసేన శ్రేణులను మమేకం చేస్తున్నానన్నారు. విజయోత్సవ సభకు వచ్చేందుకు ఆసక్తి ఉన్న ప్రతి జనసైనికులు వాహన సదుపాయం కల్పించామని వేలాదిగా తరలి వచ్చేందుకు జన శ్రేణులంతా ముందుకు రావడంతో శుక్రవారం భారీ ర్యాలీగా ఏలూరు నుండి సుమారు 130 కారులతో ఆవిర్భావ సభకు వెళ్తున్నామన్నారు. అనంతరం స్థానిక 27 వ డివిజన్ చొదిమెళ్ళలో డివిజన్ ఇంచార్జ్జి బెజవాడ నాగభూషణం కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెడ్డి అప్పల నాయుడు హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. తదనంతరం మినీ బైపాస్ రోడ్డులో ఉన్న కాస్మో క్లబ్ వద్ద నుండి రెడ్డి అప్పల నాయుడు ఆధ్వర్యంలో 130 కార్లతో భారీ ర్యాలీగా పిఠాపురం ఆవిర్భావ దినోత్సవ సభకు బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ గుప్తా,నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్,ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమతా సైనిక్ దళ్ మహిళా విభాగ అధ్యక్షురాలిగా రమణకుమారి



**విజయవాడ/ఏలూరు,మేజర్న్యూస్:** రమణ కుమారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమతా సైనిక్ దళ్ మహిళా విభాగ అధ్యక్షురాలిగా విజయవాడ ప్రెస్ క్లబ్‌లో నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ భారతీయ బౌద్ధ మహాసభ ,సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు బేతాళ సుదర్శనం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యారం శ్యామ్ కుమార్ సంఘం సభ్యత్వం ఇచ్చి,సమతా సైనిక్ దళ్ బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది. సమాజంలో సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పాటుపడుతున్న సమతా సైనిక్ దళ్,ఆంధ్రప్రదేశ్ మహిళా విభాగానికి రమణ కుమారిని అధ్యక్షురాలిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు.సమాజంలోమహిళల హక్కులను కాపాడడం,డా.బి.ఆర్. అంబేద్కర్‌సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయడం,మహిళలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలను కల్పించేందుకు ఆమె శ్రమించనున్నారు.ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్,ఆంధ్రప్రదేశ్ సభ్యులు,కార్యకర్తలు,మద్దతుదారులు ఆమెకు అభినందనలు తెలిపారు.

## నేటి నుండి పిసా ఉపాధ్యక్షులు కార్యదర్శులకు శిక్షణ



**కుకునూర్. మేజర్న్యూస్ :** ఇటీవల ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా కమిటీలకు ఎన్ని కలు నిర్వహించటం జరిగిందని అం దులో పిసా ఉపాధ్యక్షులు కార్యదర్శులుగా ఎన్నిక కాబడిన వారికి మరియు ఎంపీపీ జడ్పిటిసి ఎంపీటీసీలకు సర్పంచులకు వార్డు మెంబర్లకు పంచాయతీ కార్యదర్శు లకు సచివాలయ సిబ్బందికి మహిళ సమైక్య సభ్యులకు ఈనెల 15 నుండి 22 వరకు మండల కేంద్రంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని శిక్షణకు హాజ రయ్యే వారు ఆధార్ కార్డు తీసుకొని రాగలరని స్థానిక ఎంపీడీవో నరసింహారావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# జగదాంబ అమ్మవారి ఉత్సవాలు రాజకీయ సభల్లా మార్చారు

**ఉత్సవాలలో రూ.30,రూ.100 టికెట్లు పెట్టి నిరుపేదలను అమ్మవారికి దూరం చేశారు**

**దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు**



**జీలుగుమిల్లి, మేజర్న్యూస్:** జీలుగుమిల్లిలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ జగదంబ తల్లి అమ్మవారి ఉత్సవాలను రాజకీయ సభలుగా మార్చేసి టిక్కెట్టు ధరలను పెట్టి నిరుపేదలను అమ్మవారిని చూసే భాగ్యం కలవకుండా చేశారని దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేసి పేర్కొంటూ అమ్మవారి ఉత్సవాలు ఆద్యాంతం వన్ మెన్ షో లాగా మారిందని విమర్శించారు. జీలుగుమిల్లి జగదంబ అమ్మవారి తిరుణాలు రాజకీయ విజయోత్సవ సభలా మార్చారని అన్నారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమై విరాజిల్లుతున్న శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారి దర్శన భాగ్యానికి పేద భక్తులు దూరం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 67 సంవత్సరాల జగదాంబ అమ్మవారి ఉత్సవాల చరిత్రలో ఏనాడు లేనివిధంగా గర్భగుడిలో దర్శనానికి వంద రూపాయలు క్యూ లైన్‌లో దర్శనానికి 30 రూపాయలు వసూలు చేసిన నిర్వాహకులు ఆగమ శాస్త్ర నియమాలు పక్కనపెట్టి దేవాదాయ శాఖ నిబంధనలను తుంగలో తొక్కినట్లు పేర్కొన్నారు. ఉత్సవ కమిటీ పెద్దలు పేరుకే ఆదేశాలు మాత్రం ఆ ఇద్దరివి అంటూ విమర్శించారు. సాంప్రదాయంగా వస్తున్న అమ్మవారి అన్నదాన వితరణ కార్యక్రమం కూడా నిర్వహించకపోవడం బాధాకరం అన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్, విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్, రామదండు లాంటి హిందూ సంఘాలు అన్నదానం నిర్వహించకపోవడంపై నోరు మెదపక పోవడం బాధా కరం అన్నారు.

## రిజర్వాయర్‌లో దూకి వివాహిత ఆత్మహత్య







**బుట్టాయగూడెం,మేజర్ న్యూస్ :** బుట్టాయగూడెం మండలం ఇనుమూరు గ్రామానికి చెందిన వివాహిత గురువారం సాయంత్రం చింతలగూడెం గ్రామం సమిపంలో వున్న పోగొండ రిజర్వాయర్‌లో దూకి ఆత్మహత్య చేసుకుంది. భర్త మందలించాడని భార్య కణీతి అశ్విని(28) అనే యువతి రిజర్వాయర్‌లో దూకి ఆత్మహత్య చేసుకుందని బంధువులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జనసేన ఆవిర్భావ సభకు తరలి వెళ్ళిన నేతలు





**ముదినేపల్లి,మేజర్న్యూస్ :** పిఠాపురంలో జరిగిన జనసేన ఆవిర్భావ సభకు ముదినేపల్లి మండలం నుండి ఎ ఎన్ బాబు అధ్వర్యంలో నాయకులు , జనసైనికులు , వీరమహిశలు తరలి వెల్లారు. మండలంలోని సింగరాయపాలెం నుండి జనసేన మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు,నాయకులు కె నానాజీ , సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు , యార్లగడ్డ గంగయ్య , వడ్లాని ఆంజనేయులు, కార్యకర్తలు బారీ ర్యాలీగా తరలివెల్లారు.

## ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్






**పాలకొల్లు, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక గాంధీ బొమ్మల సెంటర్లో జనసేన జెండాను జిల్లా కార్యదర్శి బోణం చినబాబు,జిల్లా ప్రచార విభాగం కో ఆర్డినేటర్ తులా రామలింగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు శిడగం సురేంద్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపించి పది సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం తర్వాత కూటమి ప్రభుత్వంలో రాజ్యాధికారం పంచుకుని రాష్ట్ర ప్రజల శ్రేయస్సే పరమావధిగా నిరంతరం పనిచేస్తూ గ్రామీణాభివృద్ధే దేశాభివృద్ధని ప్రతిపల్లెను అభివృద్ధి వైపు నడిపిస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశేష కృషి చేస్తున్నారని ఈ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులకు దశానిర్దేశం చేస్తారని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసి ప్రజల మన్ననలను పొందుతారని అన్నారు. ఆవిర్భావ దినోత్సవ సభకు పాలకొల్లు నియోజకవర్గం నుండి బన్నీవాసు సూచనలతో, బోణం చినబాబు సహకారంతో పది బస్సులను ఏర్పాటు చేసారు.50 కార్లలో,వందలాదిగా మోటార్ సైకిల్ పై పిఠాపురం తరలి వెళుతున్నట్లు సభా ప్రాంగణానికి కార్యకర్తలు నాయకులు అందరూ చాలా జాగ్రత్తగా వెళ్లి జాగ్రత్తగా రావాలని సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు సాధనల దుర్గాబాబు, పినిశెట్టి శ్రీనివాస్, విన్నకోట గోపి కొమ్ముల దినేష్,బిట్టా లక్ష్మీనారాయణ, పసుపులేటి వరుణ్,పోకల శివ,మైగాపుల పద్మజ, అధిక సంఖ్యలో నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# పేదలు,దళితుల భూములకు పట్టాలివ్వాలి

– ఆక్రమించుకున్న అసైన్మెంట్ భూస్వాములు పేదలకు పంచాలి



దెందులూరు,మేజర్ న్యూస్ : కొవ్వలి గ్రామంలో దళితులు,పేదలు సాగుచేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని,సాగుకు అవకాశం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రవి డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై ప్రజా చైతన్యాత్రను కొవ్వలిలో ప్రారంభించారు. స్థానిక సమస్యలపై ప్రజా చైతన్య యాత్రకు దళ నాయకుడుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రామకృష్ణ అధ్యక్షత వ్యవహరించగా జిల్లా నాయకులు కె.లెనిన్ మండల నాయకులు డి.నాగేంద్ర,పి.ఆనందరావు సభ్యులుగా ఉన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ కొవ్వలి గ్రామంలో 1963 నుండి బంజర భూమిగా ఉన్న ఆర్ఎస్ నెంబర్ 131/4 లో 304 ఎకరాల ప్రభుత్వభూమిని అప్పటి ప్రభుత్వాలు 101ఎకరాలు వ్యవసాయక్షేత్రాలకు, 25 ఎకరాలు ఫిషరీస్ డిపార్ట్మెంట్ కు మిగిలిన భూమి భూములేని దళితులు,పేదలు సాగుకు అవకాశం కల్పించారు. కానీ గత ఆరునెలల నుండి కొవ్వలి గ్రామానికి చెందిన వెలమాటి సౌందర్య గ్రామ దీపికా ట్రస్ట్ నాయకురాలు కోర్టులో కేసు వేసి పేదలను, దళితులను ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. కొవ్వలి పేదలు రెవెన్యూ శాఖకు,పంచాయతీ శాఖకు గత 50 ఏళ్లకు పైగా పన్ను కట్టి ఈ భూములు సాగు చేస్తుంటే సాగు చేస్తున్న పేదలపై కక్ష సాధింపు చర్యలు వెలమాటి సౌందర్య చేయడం దుర్మార్గం అన్నారు. ఈ యాత్ర సందర్భంగా కొవ్వలి గ్రామంలో మంచినీటి చెరువు సమస్య పరిష్కారం చేయాలని చెరువులో ఉన్న పూడిక తీసి మంచినీటి సరఫరాకు ప్రభుత్వం పూనుకోవాలని కోరారు పేదల భూములను చేపల చెరువులకు ట్యాంకులుగా ఉపయోగించు కోవడానికి భూస్వాములు చూస్తున్నారని విమర్శించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వందలాది ఎకరాల భూములు అన్యాక్రాంతమయ్యాయని ఆ భూములపై సమగ్ర సర్వే రెవెన్యూ పంచాయతీ శాఖ అధికారులు చేసి బట్టపైలు చేయాలని కోరారు. ఈ యాత్ర కొవ్వలిలో ప్రారంభమై దోసపాడు పోతునూరు తదితర గ్రామాల్లో పర్యటించింది ఈయాత్రలో పోతునూరు ఆటో కార్మికులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దోసపాడు దళితులు తమ భూమి,గ్రామ సమస్యలను వివరించారు సిపిఎం జిల్లా నాయకులు కె.లెనిన్ మండల నాయకులు ఆనందరావు, నాగేంద్ర కొవ్వలి గ్రామం నాయకులు వెంకట్రావు, రంగారావు, బుజ్జి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల పవిత్ర పండుగ హోలి



ఏలూరు,మేజర్ న్యూస్ : బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వ ర్యంలో ఏలూరులోని దత్తాశ్రమం తోటలో హోలి వేడుకలు ఘనంగా, సాం ప్రదాయంగా నిర్వహించు కున్నారు. సంఘ జిల్లా నాయకులు ధరావత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారాలు చాలా పవిత్రంగా జరుపుకునే పండుగ హోలి అని అన్నారు. దీనిని ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో రంగుల పండుగగా జరుపుకుంటారని అన్నారు. సంఘ జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ మాట్లాడుతూ ప్రకృతిలో ఉన్న సప్త రంగులు ఉన్నట్లే ప్రతి మనిషి జీవితంలో కష్ట సుఖాలు,లాభ నష్టాలు ఉండే హరివిల్లులు ఉంటాయనే సందేశం హోలి పండుగ ఇస్తున్నదని అన్నారు. పురుషులు, మహిళలు, పిల్లలు అందరూ కలిసి హోలి రంగులు ఒకరిపై మరొకరు చల్లుకుని చాలా ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. అనంతరం భవానీ మాతను పూజించి, విందు భోజనాలు చేశారు. పిల్లలు సాంప్రదాయ హోలి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా రమేష్,ధరావత్ చోక్లా నాయక్,దరావత్ గాంధీ, జరభల కృష్ణ ప్రసాద్.హసావత్ జానకి, బోడా విమలా వతి,భూక్యా నాగ మణి, భూక్యా జ్యోతి, బోడా దృత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి వర్మకి బిజేపి,టిడిపి నేతల పరామర్శ



భీమవరం,మేజర్ న్యూస్ : కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మకి ఇటీవల ఢిల్లీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్పంగా గాయాలయ్యాయి. భీమవరంలో ఆయన స్వగ్రామానికి పలువురు బిజేపి నేతలు శుక్రవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఏలూరు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఎస్ చక్రధర రావు,లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ ప్రతినిధి, కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్,సాయి కృష్ణ,తెలుగుదేశం పార్టీ చింతలపూడి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి కార్ల్ మార్క్స్

– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్



ఏలూరు,మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో కార్ల్ మార్క్స్ 142 వర్ధంతి కార్యక్రమం ఆర్ఆర్ పేట స్ఫూర్తి భవన్ నందు జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి ఒక నూతన మార్గాన్ని దోపిడీలైన సమాచారాన్ని అందరికీ సమాన అవకాశాన్ని అందరూ సుఖసంతోషాలతో జీవించడానికి కావలసిన పద్ధతిని తెలియజేస్తూ మార్క్సిజంని రూపొందించిన కార్ల్ మార్క్స్ మరణించి142 ఏళ్ళు అయినా ఆయన చూపిన మార్గం ఇప్పటికీ అనుసరణీయమని తెలిపారు. ప్రపంచంలో అప్పటికే ఉన్న అనేక శాస్త్రాల సారాంశాన్ని తెలుసుకొని వాటన్నిటిని క్రోడీకరించి ఒక కొత్త సిద్ధాంతాన్ని రూపొందించడం ద్వారా మనుషుల మధ్య సమానత్వం తీసుకురావాలని తద్వారా సోషలిస్టు సమాజాన్ని స్థాపించాలని కార్ల్ మార్క్స్ ఆయన మిత్రుడు ఎంగెల్స్ కలిసి రూపొందించిన కమ్యూనిస్టు మేనిఫెస్టో పెట్టుబడి గ్రంథాలు ప్రపంచ ఉద్యమాలకు దిక్సూచిగా మారాయని కొనియాడారు. కార్ల్ మార్క్స్ తాను ఉండే ఇంటి అద్దెను సైతం చెల్లించలేని పరిస్థితుల్లో ఉండి కూడా మనుషుల మధ్య సమానత్వం సాధించడానికి తాను నమ్మిన సిద్ధాంతాన్ని రూపొందించేందుకు అనేక కష్టాలను ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్,కార్యవర్గ సభ్యులు మావూరి విజయ,బల్ల కనకదుర్గారావు,జిల్లా కౌన్సిల్ సభ్యులు భజంత్రీ శ్రీనివాసరావు, ఏరియా సమితి సభ్యులు నాగం అచ్యుత్, శాఖ కార్యదర్శి గొర్లి స్వాతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఎం క్రాంతి కుమార్,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు వర్క శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు : ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ



ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వరక శ్యామల,మన్నవ యామిని శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. మహిళా పోలీస్ అధికారికే లేని రక్షణ సామాన్య మహిళకు ఉంటుందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు విచ్చలవిడిగా మద్యం అమ్ముతూ ఉంటే అవి తాగిన యువత మహిళా పోలీస్ మీద కూడా దాడి చేసే విధంగా అసభ్యకరంగా మాట్లాడుతూ ఉంటే ఇక సామాన్య మహిళల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షించే విభాగంలో ఉన్న మహిళలకు కూడా రక్షణ లేకపోవడం అనేది సిగ్గుచేటన్నారు. విజయనగరంలో ఇటీవల మహిళా ఎస్సైపై జరిగిన దాడే దీనికి నిదర్శనం అన్నారు. మద్యాన్ని నియంత్రించడం ద్వారానే దాడులు అరికట్టవచ్చు అన్నారు. ఈ దాడులన్నీ కూడా మద్యం మత్తులోనే జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వాలు తక్షణమే మద్యం షాపుల నియంత్రణ చేయాలని, లేనిపక్షంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# మహిళా భద్రత ఆత్మ రక్షణ పద్ధతులపై దృశ్య రూపక అవగాహన





ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల పై ఏలూరు మహిళా పోలీస్ సిబ్బందితో మహిళలు,బాలికలు, వృద్ధుల రక్షణ కోసం అభయ రక్షక దళం జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. శుక్రవారం స్థానిక బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ కొత్త బస్టాండ్ ,వివిధ ప్రాంతాలలో ప్రజలకు మహిళా చట్టాలు అత్యవసర పరిస్థితులలో శక్తిని ఉపయోగిస్తే కలిగే ఉపయోగాలను గురించి అభయ మహిళా రక్షకతల సభ్యులు అవగాహనను కల్పించారు. అభయ రక్షక దళ సభ్యులు గస్తీ నిర్వహిస్తూ,సైబర్ నేరాలు, మహిళలపై వేధింపులు, ఇతర భద్రతా సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అభయ వాహనం ద్వారా సైబర్ నేరాలు, సోషల్ మీడియా మోసాలు, మహిళా భద్రత, ఆత్మ రక్షణ పద్ధతులపై దృశ్య రూపక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు 112 (అత్యవసర పరిస్థితుల్లో)1930 (సైబర్ నేరాలు)1098 (బాల్య వివాహాలు) ఏలూరు జిల్లా వాట్సాప్ నెంబర్ 9550351100 (అసాంఘిక కార్యకలాపాలు) నిర్మూలన కొరకు అత్యవసర సమయాలలో బాలికలు మహిళలు వృద్ధులు సంరక్షణ కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన టోల్ఫ్రీ గురించి అవగాహన కల్పించారు. జిల్లాలో ఉన్న అన్ని జడ్పీ హైస్కూల్లో, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో అభయ పెట్రోలింగ్ ,స్కూలును బిసి వెల్ఫేర్ హాస్టల్లో ఓపెనింగ్ ఏరియాస్ లో తిరిగి మహిళల సంరక్షణ కొరకు ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను గురించి ప్రజలకు విద్యార్థులకు తెలిపారు.

## పేకాట శిబిరంపై దాడి : రూ.53వేల నగదు, 7 మోటార్ సైకిళ్లు స్వాధీనం

పెదవేగి,మేజర్ న్యూస్ : పెదవేగి మండలంలోని అంబపాలెం గ్రామంలో పేకాట శిబిరం పోలీసులు దాడి చేశారు. గురువారం రాత్రి 12 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ.53 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా 7 ద్విచక్ర వాహనాలను 17 సెల్ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో పెదవేగి ఎస్సై రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ పై కేంద్ర ప్రభుత్వ మోసపూరిత వైఖరి

## – ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక నేతల నిరసన



**ఏలూరు,మేజర్ న్యూస్:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పట్ల కేంద్ర ప్రభుత్వ మోసపూరిత వైఖరి నిరసిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సిఐటియు, ఐఎఫ్టియు,ఎఐటియుసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వెనక్కి తీసుకోవాలని,విశాఖ ఉక్కు సొంత గనులు కేటాయించాలని, సెయిల్ లో విలీనం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని పెద్ద పెట్టున నినదించారు. సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శులు డీఎన్ వీడి ప్రసాద్,కే.బుచ్చిబాబు,బి.వెంకటరావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్యాకేజీ పేరుతో మోసపూరితంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్యాకేజీ వల్ల స్టీల్ ప్లాంట్ కు ఎటువంటి ఉపయోగం లేదని విమర్శించారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పథకం ప్రకారం స్టీల్ ప్లాంట్ ను నష్టాల్లోకి నెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ కు సొంత గనుల కేటాయిస్తే ముడి ఇనుప ఖనిజం టన్ను రు 1000కే వస్తుందని, కానీ ప్రస్తుతం టన్ను ముడి ఇనుప ఖనిజాన్ని రు 6000–8000 కు కొనుగోలు చేయాల్సి వస్తుందని ఫలితంగా నష్టాల్లోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు బీజేపీపై ఒత్తిడి తెచ్చి స్టీల్ ప్లాంట్ ను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు బండి వెంకటేశ్వరరావు,భజంత్రీ శ్రీనివాస్, కే.కన్నయ్య, అప్పలరాజు, పి.కన్నబాబు సిఐటియు నాయకులు జి.రవి కిషోర్,ఐ వి సుధాకర్, వైయస్ కనకారావు, కె విజయలక్ష్మి, టిటిఆర్ దొర, జాన్ బాబు, పి ఆదిశేషు,మొహిద్దిన్, కుమార్, ఎస్ ఎన్ రమేష్, ఐఎఫ్టియు నాయకులు యర్రా శ్రీనివాస్ రావు,గడసాల రాంబాబు, పల్లి గంగరాజు, గడసాల వెంకటరమణ, కోరాడ అప్పారావు, సంధకం అప్పారావు, జగ్గవరపు రమణ, మంగరాజు రాము తదితరులు నాయకత్వం వహించారు.

## పేకాట శిబిరంపై దాడులు

## : ఇద్దరి అరెస్టు - 60వేల నగదు స్వాధీనం





**చాట్రాయి,మేజర్న్యూస్ :** నూజివీడు డిఎస్పి కెవివిఎన్వి ప్రసాద్ ,రూరల్ ఇన్స్పెక్టర్ కే రామకృష్ణ ఆదేశాలపై శుక్రవారం చాట్రాయి ఎస్సై రామకృష్ణకి రాబడిన సమాచారం మేరకు నరసింహా రావు పాలెం గ్రామం శివారులో పేకాట శిబిరం పై దాడులు నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రూ.60వేల 400లు నగదు,27మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులను కలగజేసే జూద క్రీడలను ఎవరైనా ప్రోత్సహిస్తే లేదా పాల్గొన్న అట్టి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జూదం ఏ రూపంలో ఉన్న ఉపేక్షించమని అలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే జూద క్రీడల సమాచారాన్ని పోలీసు వారికి తెలియ చేయాలి అని,సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.

## పుంతల ముసలమ్మను దర్శించుకున్న 'దేశం' నేత నాయుడు



నరసాపురం,మేజర్ న్యూస్: స్థానిక 7వ వార్డులోని పుంతల ముసలమ్మ అమ్మవారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని నాయుడు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంకు భాస్కర నాయుడు, గుగ్గిలపు బుజ్జిబాబు, మల్లాడి మూర్తి, బండారు విశ్వ మోహన్ తదితరులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతృప్తి

## – పిఠాపురం జయ కేతనం సభలో ఎమ్మెల్యే నాయకర్

**పిఠాపురం /నరసాపురం, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ 12వ ఆవిర్భావం సందర్భంగా పిఠాపురంలో నిర్వహించిన జయ కేతనం సభలో నరసాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పాల్గొని మాటా ్డారు. శుక్రవారం జరిగిన సభలో నాయకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రోడ్డుపై వాహనదారులు వెళ్లాలంటే ఏ ప్రమాదం జరుగుతుందో అని భయపడే వారిని,రాష్ట్రవ్యాప్తంగా కీలకమైన రోడ్లను బాగు చేయటంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున ఇవ్వవలసిన జీతాలు గత ప్రభుత్వంలో 25వ తారీఖున కూడా ఇచ్చిన రోజులు ఉన్నాయని, ప్రస్తుతం ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒకటవ తారీఖున జీతాలు ఇస్తున్నామని అన్నారు. జనసేన జయతేతనం సభకు ఊహించిన దాని కంటే ఎక్కువ మంది అభిమానులు హాజరయ్యారని,ఈ సభతో పవన్ కళ్యాణ్ పై రాష్ట్ర వ్యాప్తంగా ఎంత అభిమానం ఉందో రాజకీయాలు తెలవకుండా పవన్ కళ్యాణ్ పై మాట్లాడిన వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి అర్థం అవుతుందని నాయకర్ అన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరాలు పేదలకు వరం



**బుట్టాయిగూడెం,మేజర్న్యూస్:** ఏజెన్సీలోని పేదలకుఉచిత కంటి వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని రెడ్డి సూర్య ఆర్గనైజేషన్ అధ్యక్షులు శంకరపు శ్రీనివాస్ తెలిపారు.. రెడ్డి సూర్య ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హెల్ప్ ఏజ్ ఇండియా సహకారంతో రాజేశ్వరి రామకృష్ణ న్ లయన్స్ నేత్ర వైద్యశాల నిడదవోలు వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని మండలంలోని దొరమామిడి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సూర్య ఆర్గనైజేషన్ అధ్యక్షులు శంకారపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని పేదలకు తమ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపట్ల శ్రద్ధ తీసుకోవాలని చాలామంది పేదలు వివిధ రకాల పనులకు వెళ్లి ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహిస్తారని ఆయన అన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లలేని ఈ ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. గత 16 సంవత్సరాల నుండి ఏజెన్సీ ప్రాంతంలోని పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ 14000 వేల మందికి పైగా వైద్య సేవలు అందజేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ నేత్ర వైద్య శిబిరంలో సుమారు 162 మందికి వైద్య పరీక్షలు చేయడం జరిగిందని 15మందికి కంటి ఆపరేషన్ చేయించుకోవలసి ఉన్నట్లు గుర్తించామని 35 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేశామని మిగిలిన వారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు చినబాబు, పాస్టర్ పాల్, పాస్టర్ నిరీక్షణ రావు,పాస్టర్ బషీర్ పాల్,సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేలాది మందితో ఛలో పిఠాపురం

**పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో భారీగా తరలిన జనసైనికులు**



**జీలుగుమిల్లి, మేజర్న్యూస్:** పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో పోలవరం చింతలపూడి గోపాలపురం నియోజకవర్గాల నుంచి జనసైనికులు వేలాది మందితో చలో పిఠాపురం ప్లీనరీ సభకు వెళ్లారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించడంతో మూడు నియోజకవర్గాల జనసైనికులు వీర మహిళలు పవన్ కళ్యాణ్ అభిమానులు వేలాదిగా తరలి వెళ్లారు. పార్టీ ఆవిర్భావం నుంచి ప్లీనరీ సమావేశాలు నిర్వహించ పోవడంతో పార్టీ నాయకులలో ఫుల్ జోష్తో ప్లీనరీ సమావేశానికి వెళ్లారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గద్దమణుగు రవికుమార్ జిల్లా కార్యదర్శి కరాటం సాయి ప్లీనరీ సమావేశానికి వెళ్లేందుకు మూడు నియోజకవర్గాల ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతూ వేలదిగా తరలి వెళ్లేందుకు కృషి చేశారు.

## జీలుగుమిల్లిలో హెూలీ పండుగ సంబరాలు

**రంగులు చల్లుకుంటూ కేరింతల కొట్టిన చిన్నారులు**



**జీలుగుమిల్లి, మేజర్న్యూస్:** జీలుగుమిల్లిలోని రామన్న పాలెం కాలనీలో హెూలీ పర్వదినాన్ని చిన్నారులు ఆనందంతో కేరింతల కొడుతూ జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు చల్లుకునేది రంగులు కాదని అనురాగం ఆప్యాయతలు కలగలిపిన పన్నీటి రంగుల జల్లులు అంటున్నారు. అలాగే హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని పలువురు రాజకీయ నాయకులు, విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉన్నత శిఖరాలు




**భీమవరం,మేజర్ న్యూస్:** చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తేనే ఆత్మవిశ్వాసంతో ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అందుకోగలరని ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ కమ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత్ వర్మ పేర్కొన్నారు. స్థానిక సాగి రామకృష్ణంరాజు ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సాయంత్రం జరిగిన స్పోర్ట్స్ డే సందర్భంగా ఆయన క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణం రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిశాంత్ వర్మ మాట్లాడుతూ తమ కళాశాలలో సెంట్రల్ జోన్ స్థాయి క్రీడా పోటీలు కూడా ఇక్కడే నిర్వహించి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. తమ కళాశాల క్రీడాకారులు సౌత్ జోన్, జాతీయస్థాయి ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబరచటం కళాశాలకే గర్వకారణంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఉత్తమ ప్రతిభ కనిపించిన వారికి యాజమాన్యం తరఫున ప్రత్యేక మెంటోలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ తమ కళాశాలలో అకాడమిక్ తోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షులు గోకరాజు రామరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎస్ ఆర్ కె ఆర్ క్రికెట్ కప్ విజేత ఏఐడీఎస్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు కప్ ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత్ వర్మ చేతుల మీదగా అందించారు. క్రీడల్లో విజేతలతో పాటు వివిధ అకాడమిక్ రంగంలో ఉన్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు అందించారు. అకడమిక్ డీన్ డాక్టర్ వి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. స్పోర్ట్స్ డే ప్రారంభ సూచికంగా పలువురు విద్యార్థులు ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే నృత్యాలతో క్రీడాకారులను ఉత్తేజపరిచారు. విద్యార్థులు తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ పండుగ



ఉంగుటూరు,మేజర్ న్యూస్: హెూలీ పండుగ సందర్భంగా శుక్రవారం ఉంగుటూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో హెూలీ పండగ ఘనంగా జరిగింది. గ్రామపంచాయతీ కార్యదర్శి బొడ్డు వెంకట రవిచంద్ర కుమార్, పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు హెూలీ పండుగను జరుపుకున్నారు. ఒకరికి ఒకరు రంగులు వేసుకొని హ్యాపీ హెూలీ పండుగ అంటూ నినాదాలు చేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో హెూలీ పండుగ జరగడం ఎంతో ఆనందంగా ఉందని పారిశుధ్య కార్మికులు అన్నారు. అలాగే చింత చెట్టు రోడ్లో పిల్లలు హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పంచాయతీ గుమస్తా రామోజీరావు, తదితరులు పాల్గొన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో హెూలీ పండుగ జరిగింది.

# చీపురు గూడెం పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్




**చాట్రాయి,మేజర్న్యూస్ :** చాట్రాయి మండలం చీపురుగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.మాధవిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీ చేశారని చాట్రాయి ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. పారిశుద్ధ్య పనుల విషయంలో నిర్లక్ష్యంగా వహించారని ఆరోపణలు రావడంతో విచారణ జరిపిన అనంతరం కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారని ఎంపీడీవో తెలిపారు.

## అంబేద్కర్ గురుకులంలో ఘనంగా హెూలీ వేడుకలు



ఏలూరుమేజర్ న్యూస్:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం వట్లూరు నందు హెూలీ వేడుకలు ఘనంగా జరిగాయి. హెూలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవి రంగులు. ఈ వేడుకల్లో రసాయనాలతో కూడిన రంగులకు ప్రత్యామ్నాయంగా వేపాకు,పసుపు, క్యారెట్, బీట్రూట్ వంటి పదార్థాలతో సహజ సిద్ధమైన రంగులను ఉపయోగించడం జరిగింది. వీటిని ఉపయోగించడం వల్ల చర్మ సంబంధ సమస్యలు రాకుండా నివారించవచ్చని,ఎండుగల్లో రసాయనాలకు బదులుగా సహజ సిద్ధమైన వాటిని ఉపయోగించడం ద్వారా మన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి గారు అన్నారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ గారితో పాటుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఒంటిపూట బడులు



**అమరావతి/ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని పాఠశాలలకు ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 23 వరకు కొనసాగుతాయి. ఉదయం7.45 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు. 1వ తరగతి పరీక్షలు జరిగే పాఠశాలల్లో మాత్రం. ఆ పరీక్షలు ముగిసే వరకు మధ్యాహ్నం 1.15 నుంచి సా.5 గంటల వరకు తరగతులు ఉంటాయి.

## కేంద్రమంత్రి వర్మను పరామర్శించిన 'దేశం' నేత నాయుడు



**భీమవరం, నరసాపురం, మేజర్ న్యూస్ :** కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన ప్రమాదంలో కేంద్రమంత్రి స్వల్ప గాయాల పాలయ్యారు. ఈ నేపథ్యంలో భీమవరం మంత్రి నివాసం లో శుక్రవారం నాయుడు కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి ఫౌండేషన్ కార్యదర్శి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సమాన హక్కులు సాధన కోసం కృషి చేయాలి



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: దేశంలో సగ వంతు ఉన్న మహిళలు తమ హక్కుల సాధన కోసం భాగస్వామ్యం కోసం కృషి చేయాల్సిన బాధ్యత మహిళలపై ఉందని ప్రిన్సిపల్ సివిల్ కోర్టు జడ్జి ఎస్ సూర్య కిరణ్ శ్రీఅన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎన్ఎఫ్ ఐ డబ్ల్యు పిలుపు మేరకు శుక్రవారం స్థానిక అర్జున్ హాస్పిటల్ లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య తాడేపల్లిగూడెం శాఖ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సూర్యకిరణ్ శ్రీ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో మహిళలు సమానత్వం కోసం పాటుపడాలన్నారు. అభ్యుదయ భావాలు కలిగిన మహిళలు సమాన విద్యా ,ఉద్యోగం అన్ని రంగాల్లో సమానత్వం కోసం కృషి చేయాలి అన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పెన్మత్స దుర్గాభవాని మాట్లాడుతూ మహిళలు గౌరవప్రదంగా జీవించే హక్కు ఒకరు ఇచ్చే బిక్ష కాదన్నారు. ఇది మన హక్కుని ఈ హక్కును సాధించేవరకు పోరాడుదాం అన్నారు. మహిళా సాధికారత దిశగా సమానత్వం కోసం సాగే పోరాటాలను వేగవంతం చేద్దామని పిలుపునిచ్చారు. పట్టణ ప్రముఖ శిల్పి డి.దేవికారాన్ని వడియార్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో మహిళాభివృద్ధి కోసం అక్కడ కృషి చేస్తుంటే భారతదేశంలో మహిళలకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు ఎర్ర మాధురి, మహిళా సమాఖ్య ఏరియా అధ్యక్ష కార్యదర్శులు వడ్డాది మేరీ ,నాగరాజు నాగలక్ష్మి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## 310 కేజీల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు రూరల్లో రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిలువ ఉంచిన పూర్ణ అనే వ్యక్తిపై తంగేళ్ళమూడి సచివాలయం 2 విఆర్వోగా పనిచేస్తున్న గోపి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. 310 కేజిల రేషన్ బియ్యం స్వాధీన పరుచుకున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్విరామ కృషి





## - ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** నిర్విరామంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శుక్రవారం ప్రజావినతులందించేందుకు వచ్చిన వారితో కిక్కిరిసింది. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి. నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానన ధైర్యం చెప్పారు. ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజా సమస్యల పరిష్కారాన్ని ఒక యజ్ఞంలా నిర్వహిస్తున్నామన్నారు. దీంతో ఏలూరు నియోజకవర్గంలో తిష్టవేసిన అనేక జఠిల సమస్యలు పరిష్కారమవ్వడంతో పాటూ ప్రజల దశాబ్దాల కలలెన్నో సాకారమయ్యాయన్నారు. అలాగే మరిన్ని సమస్యల పరిష్కారానికి రానున్న కాలంలో పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# జయకేతనం సభకు భారీగా తరలిన జనసేన నాయకులు,వీర మహిళలు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం నుండి పిఠాపురం చిత్రాడలో జరుగుతున్న జయకే తనం సభకు భారీగా తరలి వెళ్లిన జనసేన నాయకులు, వీర మహి ళలు కార్యకర్తలు. శుక్రవారం జయ కేతనం సభకు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు వీర మహిళలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జనసేన యువనాయకుడు బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ 12 ఏళ్ల కష్టం గత ఏడాది ఫలించింది. ఇది అధికారం చేపట్టిన తర్వాత తొలిసారి వచ్చిన ఆవిర్భావ సభ.నాడు ప్రశ్నించాం నేడు పాలన చేస్తున్నాం.పండుగ వాతావరణంలో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించాలని పవన్ సూచించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి 300 కార్లు,40 బస్సుల్లో జనసైనికులు జయకేతనం సభకు తరలివెళ్తున్నారు. పవన్ కళ్యాణ్ ఆశ యాలను ప్రపంచం గుర్తిస్తోంది. సినిమాల కంటే రాజకీయంగానే పవన్‌కు ఆదరణ పెరిగింది. సభకు సురక్షితంగా వెళ్లి సురక్షితంగా ఇంటికి తిరిగి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశీ,పుల్లా బాబి,అడపా ప్రసాద్, మైలవరపు రాజేంద్ర ప్రసాద్,పాలూరి వెంకటేశ్వరరావు,కేశవభట్ల విజయ్,మద్దాల మణికుమార్, పైబోయిన వెంకటరామయ్య,రౌతు సోమరాజు,నీలపాల దినేష్, బైనపాలేపు ముఖేష్, యంత్రపాటి రాజు, చాపల రమేష్,నల్లగంచు రాంబాబు, గుండుమొగుల సురేష్,కాళ్ల గోపి కృష్ణ,పిడుగు రామ్మోహన్ బ్రదర్స్,కసిరెడ్డి మధులత,మధుశ్రీ నాయుడు,లక్ష్మి ప్రసన్న,జనసేన నాయకులు, జనసైనికులు,వీర మహిళలు పాల్గొన్నారు.

# పదో తరగతిలో మంచి మార్కులు సాధించాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పదో తరగతి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తో విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలని రంపచోడవరం ఎంపీపీ బందం శ్రీదేవి విజ్ఞప్తి చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని ఎహెచ్ఎస్ (బాలికలు) ఇర్లపల్లి, ఎహెచ ఎస్ బందపల్లి, ఎహెచ్ఎస్ (బాలికలు) కె.ఎర్రంపాలెం, ఎహెచ్ఎస్ (బాలికలు) నల్లగొండ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ విషెస్ చెప్పి, పరీక్షలంటే భయాందోళనలకు గురికావద్దని, మానసిక ప్రశాంతతతో ఉండి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకొని మీకు మీ తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలలకు తద్వారా మన రంపచోడవరం మండలానికి మంచిపేరు తీసుకు రావాలని ఆశిస్తున్నానని రంపచోడవరం ఎంపీపీ బందం శ్రీదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరీక్షలు రాసే విద్యార్థులకు ఆమె సొంత నిధులతో స్టేషనరీ అందజేశారు. ఎంపీపీ బంధం శ్రీదేవి చేతులు మీదుగా విద్యార్థులకు హాల్ టికెట్స్ అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎపి బిసి,ఓబిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఏసురాజు





**ఏలూరు,మేజర్ న్యూస్:** ఎపి బిసి,ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షులు ఎస్‌పిఆర్ విఠల్ కుమార్ రిటైర్డ్ అయినందున జిల్లా అధ్యక్ష పదవికి పామర్తి ఏసురాజుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా క్యాలెండరు ను ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఆవిష్కరించారు. నూతన అధ్యక్షులు పామర్తి ఏసురాజుకి జడ్పీ చైర్పర్సన్ పద్మశ్రీ ప్రసాద్ శాలువాతో సన్మానించారు. ఎపిబిసి,ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యత్వ క్యూఆర్ కోడ్‌ను చైర్పర్సన్ పద్మ శ్రీ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిసి ఎంప్లాయిస్ చైర్పర్సన్‌కీ కృతజ్ఞత తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఎస్‌పిఆర్ విఠల్ కుమార్,కార్పొరేటర్ కలవకొల్లు సాంబ,యు.గోపాలకృష్ణ,విజయ్ కుమార్,ఎంవి సుబ్బారావు, ఎవిఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గోవుల రవాణాను నిరోధించిన స్థానికులు



**దెందులూరు,మేజర్ న్యూస్:** దెందులూరు మండలం ఆశ్రమం నేషనల్ హైవేపై గోవుల రవాణా జరుగుతుండాగా స్థానికులు నిరోధించారు. అక్రమ గోవుల రవాణా చేస్తున్న ఐదు వాహనాలను అడ్డుకున్న స్థానికులు. ఐదు వాహనాలలో భారీగా గోవులు ఉన్నాయని సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి జొన్నాడకు చెందిన తాడి సత్యవంశీ రెడ్డి, శ్రావ్య దంపతులు రూ.1,11,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ స్పందించాలి

**- కలెక్టరేట్ వద్ద 8 అంశాల ఫ్లెక్సీతో సామాజికవేత్త రమణరాజు నిరసన**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లా మంత్రి, డిప్యూటీ సిఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రజాహిత వెతలపై స్పందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు 8 అంశాల ఫ్లెక్సీతో గాంధేయ మార్గంగా నిరసన చేపట్టారు. కాకినాడలో 8 గ్రామాల విలీన సమస్యలు, జిల్లా కేంద్రానికి కార్పోరేషన్ ఎన్నికలు, ఆర్థిక సంఘం నిధులు, ముంపుకు గురవుతున్న కాకినాడ సామర్లకోట హైవే కెనాల్స్, ఉప్పుటేరు ప్రక్షాళన, అనారోగ్యకర కోనోకార్పస్ వృక్షాలు తొలగింపు, జిజిహెచ్ వికేంద్రీకరణ ప్రసూతి విభాగంలో బెడ్స్ పెంపు, ఉప్పాడ తీరంలో రక్షణగోడ, మడ అడవుల పెంపకం సంరక్షణ, సాల్ట్ భూముల్లో విమానాశ్రయం, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాదికి అన్యాయం జరగకుండా ఎంపి సీట్ల పెంపు, పర్యటనల్లో వ్యక్తిగతం కాని వినతిపత్రాల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాటు అంశాలను కోరారు. నిజాయితీగా ప్రశ్నించే ప్రజాస్వామ్య గొంతుకలకు జవాబులు ప్రకటించాలన్నారు. జిల్లాకు ఏకైక మంత్రిగా, డిప్యూటీ సిఎం గా ప్రజాహిత వినతిపత్రాలు స్వయంగా స్వీకరించే ప్రక్రియకు పవన్ పర్యటనల్లో తగిన సమయం కేటాయించకపోవడం వలన అధికారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి వలన ప్రజాస్వామి కవాదుల్లో తీవ్ర అసంతృప్తి వుందని పేర్కొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ,అర్చన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది.వేదపండితులు ఐ.వి.ప్రసాద శర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ పాల్గొన్నారు.

# చెత్త మీద పన్ను వేసిన గత చెత్త ప్రభుత్వం

**పాలకొల్లులో 30 టన్నుల చెత్తని వదిలి వెళ్లారు**
**వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్‌నీ పాలకొల్లులో**
**మంత్రి రామానాయుడు సారథ్యంలో నెలకొల్పుతాం**
**స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభి రామ్**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో కరోనా సమయంలో ప్రజలు ఎన్ని ఇబ్బందులకు గురి కాబడ్డారో ప్రతి ఒక్కరూ చూసారని ,కరోనా పేషెంట్ ఆసుపత్రికి వెళ్తే ఆక్సీజన్ సిలిండర్‌కి ఒక రేటుబెడ్‌కి ఒక రేటురేమిడేసివర్ ఇంజక్షన్‌కి ఒక రేటు ఇలా ప్రతి దానికి రేటు కట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొమ్మా రెడ్డి పట్టాభి రామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ స్వయంకృషితో రాజకీయంగా ఎదిగిన వ్యక్తులుగా పేరు పొందిన మంత్రులు నిమ్మల రామానాయుడు,సత్య కుమార్ లతో వేదిక పంచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు..ఒక టీచర్ గా ఉండి రాజకీయంగా నిమ్మల రామానాయుడు మంత్రి అయితే ఒక సాధారణ కార్యకర్త స్థాయి నుంచి మంత్రిగా సత్య కుమార్ గారు ఎదిగారని పట్టాభి రామ్ తెలిపారు. కోవిడ్ సమయంలో ఆసుపత్రులు ఎలా పని చేశాయో మీరంతా గుర్తు చేసుకోవాలని,తిరుపతి రుయా హాస్పిటల్ లో 30 మంది ఆక్సిజన్ దొరక చనిపోయారనీ పట్టాభి రామ్ అన్నారు..నిజాయితీ గా పని చేసే వ్యక్తి అయినా మంత్రి సత్యకుమార్ చేతిలో ఆరోగ్య శాఖ పెట్టారని పట్టాభి స్పష్టం చేశారు..ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన విధంగా 25 లక్షల రూపాయలతో యూనివర్సల్ హెల్త్ స్కీమ్ తీసుకువస్తున్నామని దీనివలన ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా లభిస్తుందని, దేశంలో మరే ఇతర రాష్ట్రం లో లేని విధంగా ఈ స్కీమ్ ఉంటుందనీ పట్టాభిరామ్ తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత ద్వారా కొన్ని కోట్ల మంది లబ్ధి పొ%శీ%దుతున్నారని అలాగే త్వరలోనే డిజిటల్ హెల్త్ కార్డ్ కూడా ప్రతి ఒక్క సిటిజన్ కి ఇవ్వబోతున్నామని పట్టాభి రామ్ తెలిపారు.డబల్ ఇంజిన్ సర్కార్ ఏ విధంగా పని చేస్తుందో అవన్నీ మన కళ్ళెదురుగా కనబడుతున్నాయని పట్టాభి తెలిపారు..స్వతంత్రంకోసం పోరాటం చేసినట్టు గత ప్రభుత్వం మీద పోరాటం చేసి స్వతంత్ర తీసుకువచ్చామని అందుకే ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తిరుగుతున్నారని పట్టాభి అన్నారు..అవినీతికి తావు లేకుండా ఇచ్చిన హామిల్ని నెరవేరుస్తూ ముందుకు వెళ్తూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని నిరూపించామని పట్టాభి పేర్కొన్నారు..చెత్త మీద పన్ను వేసిన చెత్త ప్రభుత్వం 30 వేల టన్నుల చెత్తని పాలకొల్లు పట్టణంలో వదిలి వెళ్లారని,

అతి త్వరలోనే ఇక్కడున్న 30 టన్నుల చెత్తని క్లియర్ చేసి ఆ భూమిని మంచి పార్క్ గా తీర్చి దిద్దుతామని పట్టాభి హామీ ఇచ్చారు.ఏ రోజు కారోజు వచ్చిన చెత్తని వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా ప్రాసెస్ చేసి చెత్త నుంచి సంపద సృష్టిస్తామని త్వరలోనే ఒక మంచి వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ నీ మేము పాలకొల్లులో రామానాయుడు సారథ్యంలో నెలకొల్పుతామని పట్టాభి స్పష్టం చేశారు..స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారన్ని స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం గా ప్రకటించడం జరిగింది..అందులో భాగంగా ఈ నెల మూడవ శనివారం తణుకులో ప్లాస్టిక్ కి వ్యతిరేకంగా పని చేసే అంశం మీద స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవ కార్యక్రమం చేయబోతున్నామని పట్టాభి రామ్ స్పష్టం చేశారు..స్వచ్ఛ ఆంధ్ర కల సాకారం కావాలంటే ప్రజలందరి సహకారం చాలా అవసరమని,ఈ ఉద్యమంలో మీరందరూ భాగస్వాములు అవ్వాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభి రామ్ పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభిరామ్‌తోపాటు మంత్రులునిమ్మల రామానాయుడు, వై.సత్య కుమార్ ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు

# చిట్టవరంలో ఉచిత వైద్య శిబిరం

**నరసాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** మండలం లోని చిట్టవరం గ్రామంలో విజయవాడ పీవీ.ఆర్.మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారం తో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శికాకిలేటి ఆనందకుమార్ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన శిబిరంలో పెద్ద ఎత్తున పాల్గొ ని పరీక్షలు చేయించుకున్నారు. గ్రామ సర్పంచ్



తాడి లక్ష్మణరావు శిబిరాన్ని ప్రారంభిం చారు. ఎంపీటీసీ నక్కా లక్ష్మీనారాయణ, గ్రామ మాజీ ఉపసర్పంచ్ పాలంకి ఉదయ భాస్కర్,చించినాడ మాజీ ఎంపీటీసీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గుండె, బీపి, షుగర్,ఎకో స్కాన్,ఇసిజి, థైరాయిడ్,మొదలగు వైద్య పరీక్షలను చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

# 20న విజయరాయిలో కోకో రైతుల రాష్ట్ర సదస్సు

**– గింజలు కొనుగోలు చేయకపోతే ఉద్యమం తీవ్రతరం**



**పెదవేగి,మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర ఇచ్చి కోకో గింజలు కొనుగోలు చేయాలని, పాత గింజలు వెంటనే కొనాలని, కంపెనీలు రైతులను పెడుతున్న ఇబ్బందులను తదితర సమస్యలను తక్షణ పరిష్కరించాలని కోకో రైతుల సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. శుక్రవారం విజయరాయి గాంధీ నగర్ లోని సీతారామ కళ్యాణ మండపంలో కోకో రైతుల సమావేశం మున్నంగి సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన ఉదయం 10 గంటలకు పెదవేగి మండలం విజయరాయిలో గాంధీనగర్‌లోని సీతారామ కళ్యాణ మండపంలో కోకో రైతుల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. రైతు సంఘాల రాష్ట్ర నాయకులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 75 వేల ఎకరాలలో కోకో సాగు జరుగుతున్నదని, ఏలూరు జిల్లాతోపాటు తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, అనకాపల్లి, విజయనగరం,శ్రీకాకుళం జిల్లాల్లో అత్యధిక సాగు ఉందని చెప్పారు. అన్ని జిల్లాల నుండి కోకో రైతులు పెద్ద ఎత్తున రాష్ట్ర సదస్సుకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కంపెనీలు రైతులను ఇబ్బందులు పెట్టే ధోరణితోనే ఉన్నాయన్నారు. పాత గింజల కొనుగోలుపై కంపెనీలు స్పష్టత ఇవ్వడం లేదన్నారు. కంపెనీలు మాత్రం ఆన్ సీజన్ గింజలు కొనలేమని,నాణ్యత లేదని బుకాయిస్తూ రోజురోజుకీ ధర తగ్గించి వేయడం దారుణమని విమర్శించారు. అధికారులు, ప్రభుత్వం కూడా కంపెనీలు కొనాలని గట్టిగా చెప్పే పరిస్థితి కనిపించలేదన్నారు.

ఈనెల 20న విజయరాయిలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ప్రాంతీయ కొబ్బరి రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు రామకృష్ణ, కోకో రైతులు కోనేరు సతీష్ బాబు, గారపాటి పూర్ణచంద్రరావు,నాగరాజు శ్రీనివాస రాజు,జాస్తి కాశీ బాబు, బొల్లినేని ప్రసాద్, పాలడుగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ పౌర్ణమి పురస్కరించుకొని శ్రీవారి గ్రామోత్సవం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయంలో శుక్రవారం ఉదయం హెూలీ పౌర్ణమి పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక వాహనంపై స్వామి అమ్మవార్లను ఉంచి అర్చకులు పూజాదికాలు నిర్వహించి హారతులు ఇచ్చారు. అనంతరం గ్రామ పురవీధులలో గ్రామోత్సవాన్ని మేళతాళాలు మంగళ వాయిద్యాలు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు స్వామివారిని దర్శించుకుని టెంకాయలు సమర్పించి హారతులు ఇచ్చారు.అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

# ముదినేపల్లి జడ్పీ పాఠశాలకు

**రూ. 15.85 లక్షలతో సైన్స్ ల్యాబ్**





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ముదినేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రు15.85 లక్షలతో నిర్మాణం అవుతున్న సైన్స్ ల్యాబ్ భవనాన్ని ఏపీసి సమగ్ర శిక్ష డాక్టర్ పంకజ్ కుమార్ ఏఎంఓ ఆర్ రామారావులు పరిశీలించారు. పాఠశాల కాంపౌండ్ వాల్ , సైన్స్ ల్యాబ్ నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు?? పాటించాలని సూచించారు. పూర్వ విద్యార్థి పిఎల్ డెవలప్మెంట్ అధికారి కే ప్రసాద్, ఉపాధ్యాయుల సహకారంతో స్టేషనరీతో పాటు హాల్ టిక్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వై విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులకు పరీక్షలు వ్రాసే విధానం , కెరియర్ గైడెన్స్ ను విద్యార్థులకు వివరించారు.

# మార్క్సిజం పితామహుడు కారల్ మార్క్స్‌కు ఘన నివాళులు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** కారల్ మార్క్స్‌కు సిపిఎం జిల్లా కమిటీ తరపున ఘన నివాళి అర్పించారు. కారల్ మార్క్స్ 142వ వర్ధంతి కార్యక్రమం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.ఎన్.వి.డి. ప్రసాద్ అధ్యక్షతన ఏలూరులోని సిపిఎం జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుకు జిల్లా కార్యదర్శి ఎ.రవి కారల్ మార్క్స్ చిత్రపఠానికి పూలమాల వేశారు. తర్వాత పుచ్చుక ఆదిశేషు గీతాన్ని ఆలపించగా మిగిలిన సభ్యులు పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ 1883 మార్చి 14వ తేదీన కారల్ మార్క్స్ లండన్‌లో బ్రోన్కైటిస్ కారణంగా మరణించారని తెలిపారు. ఆయన మార్క్సిజం పితామహుడని కొనియాడారు. ఆయన జర్మన్ తత్వవేత్త, ఆర్థికవేత్త, చరిత్రకారుడు, సామాజికవేత్త, పాత్రికేయుడే కాకుండా సోషలిస్ట్ విప్లవకారుడని తెలిపారు. ఆయన రచనలు ఆధునిక అంతర్జాతీయ కమ్యూనిజంకు సైద్ధాంతిక పునాదిని ఏర్పాటు చేశాయన్నారు. ప్రపంచ వ్యాపితంగా సమసమాజాన్ని స్థాపించవచ్చని, అది కేవలం కల కాదని,సాధ్యం చేయవచ్చని తన సిద్ధాంతం ద్వారా రుజువు చేసిన మహెూన్నత వ్యక్తి కారల్ మార్క్స్ అని కొనియాడారు. కమ్యూనిస్టులు ముందుకు సాగాలని, ప్రజలు కలసిరావాలని, తద్వారా కారల్ మార్క్స్‌కు నిజమైన నివాళు లర్పించినట్లు అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.రామకృష్ణ, జిల్లా నాయకులు ఎ.శ్యామలారాణి, కె. విజయలక్ష్మి, కె.లెనిన్, ఎం. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.